స్థానిక దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 5 | అక్టోబర్ | 2024 | పేజీలు : 17




## అన్నపూర్ణేశ్వరిగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఠాధిపతి మాదవానంద సరస్వతి



7 లో

## గత ప్రభుత్వ హయాంలో
# కుల వృత్తుల నిర్వీర్యం




అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గణప సముద్రం సరస్సును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర మంత్రి సీతక్క

గణప సముద్రం సరస్సులో చేప పిల్లలను వదిలిన

మంత్రి సీతక్క ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్, రాహుల్ శర్మ

2 లో



## రేవంత్ మొనగాడు కాదు..
# మోసగాడు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్4,మేజర్ న్యూస్(సూర్య): రైతు రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన రేవంత్ మొనగాడు కాదని.. మోసగాడని బీఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలో అమ్మాపూర్ క్రాస్ రోడ్ లో ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహం దెగర మాజీ మంత్రి దయాకరరావు ఆధ్వర్యంలో 2లక్షల రుణమాఫీ కానీ రైతులతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పుతూ మాటతప్పాడన్నారు. దసరాలోపు రైతుబంధు పడకపోతే మిగతా 2లో..

హైడ్రా పేరుతో పేదల ఇళ్లు

కూల్చే హక్కు ఎవరిచ్చారు

మాజీ మంత్రి హరీశ్ రావు

రుణమాఫీ 2లక్షలు కాని రైతులతో ధర్నా

రేవంత్ సర్కార్ పై హరీష్ రావు ఆగ్రహం

తొర్రూర్ ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

## పలువురు సీనియర్ సివిల్ న్యాయమూర్తుల బదిలీలు

6లో..



5 లో

## మత్స్య కార్మిక కుటుంబాల
# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెరిగే చేపల్ని పంపిణీ చేస్తున్నాం

జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణ: మంత్రి సీతక్క

## పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం

కలెక్టర్‌కు సూసైడ్ నోట్

2 లో





## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి

2 లో

# రేవంత్ మొనగాడు కాదు.. మోసగాడు

మొదటి పేజీ తరువాయి..

విడిచిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.దసరా తర్వాత రాహుల్ గాంధీ ఇంటిని ముట్టడిస్తామన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. కుంటిసాకుతో రుణమాఫీ ఎగ్గొట్టి.. 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పాలకుర్తి మండలం లోనే 4314 మందికి రుణమాఫీ కాలేదని మంత్రి తుమ్మలనే చెప్పారని, 22 లక్షల మందికి చేశాం. మిగతా వారికి కాలేదు అన్నాడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా చాలా మంది రుణమాఫీ కాలేదు అని హరీశ్ రావు రేవంత్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహూల్ గాంధీ వరంగల్ వచ్చి వరంగల్ డిక్లరేషన్ ప్రకటించారు. భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు అన్నారు.. ఇప్పటికి కాలేదు. రైతు కూలీలు, భూమి లేని రైతులకు పంట బీమా పథకం అన్నారు. అది కూడా కాలేదు. పోడు, అసైండ్ భూములకు యాజమాన్య హక్కులు ఇస్తామన్నారు. అన్ని రకాల పంటలకు 500 బోనస్ అని, ఇప్పుడు సన్నాలకి మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రేవంత్ రెడ్డి దయ వల్ల రాహుల్ గాంధీ మీద నమ్మకం లేకుండా పోతుంది. వరంగల్ రైతు డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదుఅని హరీశ్ రావు ప్రశ్నించారు.రుణ మాఫీ చేసే వరకు రైతుల పక్షాన పోరాడుతామన్నారు.వృద్ధాప్య, వికలాంగుల పింఛను పెంచలేదని, మహిళలు కు నెలకు రూ.2500 ఇస్తామని ఇంతవరకు జాడే లేదన్నారు..ఏ పథకం కూడా పూర్తిగా చేయని దద్దమ్మ ప్రభుత్వమని ఎద్దేవా



చేశారు.బీఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.అన్ని రకాలుగా ప్రజలకు కేసీఆర్ అండగా ఉన్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ మంత్రి ,ఎమ్మెల్సీసత్యవతి రాథోడ్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ,మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎంపీ మాలోత్ కవిత,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిబీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం

### కలెక్టర్ కు సూసైడ్ నోట్



కురవి,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శుక్రవారం కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వంగూరి నాగలక్ష్మి 30, గ్రామ పంచాయతీ కార్యాలయం లోనే పురుగుల మందు తాగింది.సిబ్బంది హుటాహుటిన మహబుబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అదే గ్రామానికి చెందిన దొంతు యాదగిరి అను వ్యక్తి గత కొంత కాలంగా వేధిస్తున్నారని పై అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని,తన చావుతోనైనా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు రాసిన సూసైడ్ నోట్ లో ఆరోపించింది.చికిత్స పొందుతున్న నాగలక్ష్మి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## గత ప్రభుత్వ హయాంలో కుల వృత్తుల నిర్వీర్యం

గణపురం అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: గత ప్రభుత్వం కులవృత్తులను నిర్వీర్యం చేసిందని మత్యకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదనిరాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల వేసే కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తెలంగాణ ఫిషరీష్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలసి మంత్రి సీతక్క చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఉచిత చేప పిల్లలు పంపిణీ ద్వారా మత్యకారులకు ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు జలాశయాల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. చెరువే మన జీవనాధారమని గత ప్రభుత్వ హయాంలో చెరువులన్ని. అన్యాక్రాంతమయ్యాయని, నీళ్ళు వెళ్లకుండా పూడ్చి వేశారని తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు చేడుతుంటే అడ్డుపడుతున్నారని అన్నారు. చెరువుల పట్నం గా హైదరాబాద్ కు పేరుందని ఆ చెరువులను కాపాడుకోవాలని తెలిపారు. చెరువులను కాపాడుకోపోతే భవిష్యత్తు తరాలకు అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. నీలి విప్లవం రావాలని తద్వారా మత్స్యకారులు అభివృద్ధి జరగాలని అన్నారు. చెరువు ఎగువనున్న పంట పొలాల నుండి మందులు చల్లిన నీరు చెరువుల్లో చేరడం వల్ల చేపలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అ నీళ్ళు చెరువుల్లో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువులు ద్వారా చేపలు పెంపకంతో పాటు వ్యవసాయం జరుగుతుందని అన్నారు.శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మత్యకారులు ఆర్థికంగా



బలోపేతం అవడంతో పాటు, రాష్ట్ర ఆర్థికవ్యవస్థ కూడా ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెలు, చేపలు పథకాలలో అవినీతికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యత కలిగిన చేప పిల్లలు వేస్తున్నామన్నారు. అవినీతికి పాల్పడితే సహించమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్,గణప సముద్రం చైర్మన్ మల్లెవేని రాజు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ సొసైటీ ప్రధానకార్యదర్శి కొంతం గణపతి ఉపాధ్యక్షులు గుండ్ల రాజు సొసైటీ డైరెక్టర్స్ మల్లవేణి ఉప్పలయ్య గుళ్ల రాజ్ కుమార్ పల్లవేణి కృష్ణం రాజ్ వివిధ గ్రామాల ముదిరాజ్ కులస్థులు మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊకల్ సొసైటీలో మెటల్ రోడ్డు పనులు ప్రారంభం




గీసుగొండ అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద ఉన్న ది ఆంధ్ర బ్యాంకు కర్షక సేవ సహకార సంఘంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సొసైటీ ఆవరణ అస్తవ్యస్తంగా మారి బురదమయంగా ఏర్పడింది.దీంతో బ్యాంకు వచ్చే ఖాతాదారులు, రైతులు సొసైటీ లోపలికి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ స్పందించారు. సంఘం భవన నిధులతో సొసైటీ ఆవరణలో మెటల్ రోడ్డు పనులు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సొసైటీ ఆవరణలో మెటల్ రోడ్డు పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఊకల్ సొసైటీ ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకరంతో అభివృద్ధి పనులు చేపడుతని అన్నారు.కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ ,జూనియర్ లెక్చరర్స్ నియామకాలు తక్షణమే చేపట్టాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : డీఎస్సీ తోపాటు జూనియర్ లెక్చరర్స్ నియామకాలు తక్షణమే చేప ట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన అక్టోబర్10 నాటికి నియామకాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటము పై హర్షం వ్యక్తం చేశారు. డిఎస్సీ రాసిన అభ్యర్థులు ర్యాంకు సాధించి ఉద్యోగం పోందిన వారు , జూనియర్ లెక్చరర్స్ పరీక్షలలో కూడా మంచి ర్యాంకు సాధించారని అన్నారు. దీనివల్లన డిఎస్సీలో ఉద్యోగం సాధించిన అభ్యర్థి జెఎల్ ఉద్యోగం సాధించిన తర్వాత మళ్ళీ టీచర్ పోస్టును వదిలేశే అవకాశం ఉంటుందని, డిఎస్సీ ఫలితాలు, లెక్చరర్ పోస్టులు రెండు ఒకేసారి నియామకాలు చేపట్టితే ఈ సమస్యలు తలెత్తే అవకాశం ఉండవని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం బియ్యం పంపిణీ



చెన్నారావుపేట అక్టోబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): మిత్రుడి జ్ఞాపకార్థం తోటి మిత్రులు ఆర్థిక సహాయంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన చీర రంజిత్ ఇటీవల మృతి చెందాడు. అతని జ్ఞాపకార్థం అగ్రి కల్చర్ కళాశాల వరంగల్ కు చెందిన తన తోటి మిత్రులు 15 మంది నిరుపేదలకు శుక్రవారం బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి గ్రామ ప్రజలను చల్లగా చూడాలి

### యువ చైతన్య గ్రూప్ సభ్యులకు సౌండ్ సిస్టమ్ బహుకరించిన మాజీ ఉపసర్పంచ్ కుక్కల బిక్షపతి

శాయంపేట, అక్టోబర్ 04,(సూర్య న్యూస్ ) : మండలంలోని తహరాపూర్ గ్రామంలో యువ చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు,యువత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని తహరాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి అన్నారు. గ్రామంలో ప్రతి ఏటా యువ చైతన్య గ్రూప్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.ఈ సారి ఉచ్చవాలకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ బిక్షపతి తన వంతు సహాయంగా యువ చైతన్య గ్రూప్ కు రూ.,40 వేల విలువగల ఆమ్ప్లిఫైర్, సౌండ్ బాక్సులను దుర్గామాత ఉత్సవాలలో బహుకరించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరినీ దుర్గమ్మ తల్లి చల్లగా చూడాలని,ఎలాంటి కీడు సంఘటనలు జరగకుండా,యువత మంచి మార్గంలో నడిచేట్టు, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించి దుర్గా మాత కరుణా కటాక్షం గ్రామం పై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్న రాజేందర్,పరకాల



వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య, మాజీ ఎంపీటీసీ నిమ్మల రమేష్,పున్నం పురుషోత్తం రెడ్డి ,పూజారి కొమురయ్య, బండారి పైడి, చందనాల సునీల్, రావుల శ్రీనివాస్,యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కడియం



జఫర్ గడ్, అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కడియం నివాసంలో మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన గుండా రాజేష్ కు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన బాధ్యత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మారపల్లి ప్రభాకర్ తమ్మదపల్లి జి గ్రామానికి చెందిన పలువురు బాధితుల సమస్యలను ఎమ్మెల్యే కడియం దృషికి తీసుకు రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, మారపల్లి ప్రభాకర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల ఐలయ్య మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, జిల్లా నాయకులు ఇల్లందుల శ్రీనివాస్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు



## జెన్ కో ఆధ్వర్యంలోనే థర్మల్ ప్లాంట్లు నిర్మించాలి

### నిర్మాణంలో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకోం

### రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

గణపురం అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: జెన్ కో ఆధ్వర్యంలోనే థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాలు చేపట్టాలని రామగుండం థర్మల్ ప్లాంటు లో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్. ఆధ్వర్యంలో శుక్రవారం భోజన విరామ సమయంలో కేటిపిపి ముందు నిరసన వ్యక్తం చేశారు. టీజీ జెన్ కో సింగరేణి ఆధ్వర్యంలో జాయింట్ వెంచర్ గా 1800 మెగావాట్ల ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయినా టీజీ జెన్ కో ద్వారానే రామగుండం థర్మల్ ప్లాంట్ (1800) నిర్మించాలని అసోసియేషన్ నేతలు నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన జెన్ కో ద్వారానే పాల్వంచ పాత ప్లాంట్ స్థానంలో 800 మెగా వాట్లు జెన్ కో ద్వారానే నిర్మించాలని, కెటిపిపి (స్టేజ్ 3) 1800 మెగావాట్లు నిర్మించాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల నాయకులపై బురద జల్లే రాజకీయాలు మానుకోవాలి

### కాంగ్రెస్ మండల నాయకులను ఓర్వ లేని ప్రతిపక్ష నాయకులు

### నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్

పరకాల రూరల్ అక్టోబర్ 4 మేజర్ న్యూస్: నడికుడ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కరించడాన్ని ఓర్వలేని మండల ప్రతిపక్ష నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ తప్పుడు కథనాలు రాయిస్తూ కడుపు నింపుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఖబర్దార్ ప్రతిపక్ష నాయకులారా కాంగ్రెస్ మండల పార్టీ నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేసి ఇబ్బందులకు గురి చేస్తే చట్టం తన పని తాను చేసుకుంటుందని నడి కూడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పార్టీ నాయకులు నడి కూడ మండల కేంద్రంలో గాని మరియు 14 గ్రామాలలో గాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షాపుల యజమానులపై ప్రజలపై ఎలాంటి పెత్తనాలు చేస్తూ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని పాల్పడినట్టుగా



డబ్బులు వసూలు చేసినట్టుగా ఎవరైనా రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి మండల పార్టీ నాయకులు సిద్ధమని ప్రజలకు చేరువగా ఉండే దాన్ని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురదజల్లే రాజకీయాలు చేస్తూ తప్పుడు కథనాలు రాయిస్తూ కాంగ్రెస్ మండల నాయకుల మనోభావాలపై దిబ్బతీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా తప్పు చేసినచో రుజువు చేస్తే దేనికైనా సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఇక చూస్తూ ఊరుకునేది లేదు అని తాట తీస్తామని హెచ్చరించారు.



## బ్రహ్మచారిణి అలంకారంలో భ్రమరాంబికా దేవి అమ్మవారు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 4) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన మల్లికార్జున స్వామి ఆలయ ఉప ఆలయం నందు కొలువై ఉన్న భ్రమరాంబిక దేవి అమ్మవారు రెండవ రోజు భక్తులకు బ్రహ్మచారిణి అలంకారములో దర్శనమిచ్చారు. నిత్యాహ్నికము బాలానుష్టానములు చతుఃస్థానార్చన, కుమారీపూజ, మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ ఆలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోట గుళ్ళలో మహిళ ప్రొబిషనరీ ఎస్ఐ పూజలు





గణపురం అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం గణపురం పోలీస్ స్టేషన్ లో మహిళ ప్రొబిషనరీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గైక్వాడ్ అమూల్య శుక్రవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## బాల త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



గణపురం అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: దేవి శర న్నవరాత్రి ఉత్సవా లలో భాగంగా రెం డవ రోజు దుర్గా మాత బాల త్రిపుర సుందరి దేవి రూ పంలో దర్శనమి చ్చారు. దుర్గామాత ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారిని పట్టు వస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

### కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణకు

## కాటమయ్య రక్షణ కవచం

### సేఫ్టీ మోకుల శిక్షణ అవగాహన శిబిరం



జఫర్‌గడ్, అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: కల్లు గీత కార్మికుల ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం పేరుతో అందించే సేఫ్టీ మోకులు కల్లుగీత కార్మికులకు ఎంతో మేలు చేస్తాయని జనగామ జిల్లా గౌడ సంఘం కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఉప్పుగల్లు, తిమ్మంపేట, తిమ్మాపూరు, షాపల్లి, కునురు , ఓబులాపూరు , సూరారం, ఇమ్మత్ నగర్, రఘునాథ్ పల్లి, తమ్మడపల్లి ఎ, తమ్మడపల్లి ఐ గ్రామాల గీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఎలా ఉపయోగించాలి అనేదానిపై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. దాదాపు 172 మందికి శిక్షణ ఇచ్చి సేఫ్టీ మొకులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ గా గూడ రవీందర్, వడ్లకొండ వెంకటేష్, మొలుగూరి సంతోష్ కుమార్, పోతుల అంజయ్య, బాల్నే కార్తీక్ మండల అధ్యక్షులు గడ్డం రాజు , స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు మల్లం రాజమౌళి గౌడ్ జిల్లా నాయకులు యాదగిరి గౌడ్, మూల యాకయ్య గౌడ్, సతీష్ గౌడ్, దర్గయ్య గౌడ్, మెరుగు మహేందర్ గౌడ్, గడ్డం రాజు గౌడ్, సుభాష్ గౌడ్ ,సురేష్ గౌడ్ ,మేడిపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..



## కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన బిజెపి నేతలు



గణపురం అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ని శుక్రవారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు. బండి సంజయ్ ని కలిసిన వారిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు భూపాలపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి బీజేవైఎం కళాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ తదితరులున్నారు.

## జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా దోహదపడుతోంది

### బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : యోగ విజ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని, నైపుణ్యాన్ని పెంచేందుకు దోహదపడుతుందని బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికల కు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యత పై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులకు బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా బల్ల మహేందర్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన తప్పనిసరి అని, జ్ఞానాన్ని పెంపొందించుటకు వ్యక్తిత్వ నైపుణ్యానికి యోగ తప్పనిసరిగా అవసరమని, యోగా శారీరక దృఢత్వాన్ని ,మనస్సు , శరీరానికి ప్రశాంతత, శాంతిని కలిగిస్తూ ఆందోళన, నిరాశ , నొప్పి వంటి రుగ్మతలు రాకుండా సహాయపడుతుందన్నారు. త్వరలోనే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా సాధనకు సిద్ధమవుతున్నామని తెలిపారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, బడితల రమేష్, శేఖర్ నాని, తోపాటు బాల సాధకులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలి

### హింసను నివారించేందుకు సంఘటితంగా కృషి చేయాలి

### డాక్టర్ పల్లెపాడు దామోదర్

ఆత్మకూర్ అక్టోబర్ 04, (సూర్య న్యూస్): మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ భారతి మహిళా సమాఖ్య సభ్యులకు లింగాదారిత హింస నివారణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ పల్లెపాడు దామోదర్ ముఖ్య అతిది గా పాల్కొని మాట్లాడుతూగు మహిళలపై జరుగుతున్న హింసలను ప్రతిఒక్కరు కందించాలని, మహిళలలు ఆడపిల్లలపై హింసను నివారించేందుకు సంఘాటీత కృషి చేయాలనీ అన్నారు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చెర్యలు తీసుకోవాలి అన్నారు. జాతీయ నేర పరిశోదనా ఘనంకాల ప్రకారం మహిళలపై హింసలు గత ఐదు సంవత్సరాలు నుండి మూడు రేట్లు పరిగిందని, ప్రతి ముగ్గురు మహిళలో ఇద్దరు హింసకు గురవుతున్నారని, ప్రతి 13 నిముషాలకు ఒక్క వరకట్నాపు హత్య జరుగుతుంది అని అన్నారు. ప్రతి మహిళా మహిళా






రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకొని మహిళలపై జరుగుతున్న హింసలను నివారించుకోవాలని అన్నారు. మహిళలకు,ఆడపిల్లలకు హింసారహిత సమాజాన్ని నిర్మించడంకోసం ప్రభుత్వ సహకార సంస్థల అనుసంధానం తో సాధ్యం అని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి తో పాటు మహిళా హక్కుల సాధనకై సంఘాటీతం కావాలని, సర్వోదయ సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సహాయం, కౌన్సిలింగ్, వృత్తి నైపుణ్యం శిక్షణాలు మరియు జీవోనోపాదుల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు వారి సమస్యల పరిష్కరించుకోవాలి అని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింసలకు మూలమైన లింగ వ్యత్యసాలను కుటుంబ స్థాయి నుంచి మార్పు తేవాలి అనిన్నారు, స్త్రీ పురుషులు సమానం అనే భావన చిన్నతనం నుంచి పిల్లలకు నేర్పించాలన్నారు, సర్వోదయ సమన్వయము ద్వారా మహిళలల కోసం పని చేస్తున్న సఖీ, జిల్లా న్యాయ అధికార సంస్థ, స్వదర్ హోమ్స్ మహిళా సహాయక కేంద్రాలు సేవలను సద్వినియోగం చేసుకొని మహిళలపై జరుగుతున్న హింసలను నివారించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, సమాఖ్య కార్యదర్శి అరుణ, సీసీ శాంసన్, రజిని సరవోదయ ఫీల్ ఆఫీసర్ రవీందర్ మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### పెరిగే చేపల్ని పంపిణీ చేస్తున్నాం

### జిల్లాలో చేపల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణ

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 4 (మేజర్ న్యూస్): మత్స్య కార్మికుల కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లాలో సమృద్ధిగా చెరువులు, కుంటలు, సరస్సులు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి జిల్లా ప్రాంతం ఎంతగానో ఉపయోగపడుతుందని, మత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని సీతక్క అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. శుక్రవారం ములుగు మండలం జాకారం గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మత్స్యకార సహకార సంఘాల సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్ లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు. కెట్లు, రవ్వ, మెరిగే మూడు రకాల చేపపిల్లలన విడుదల చేయడం చిరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో



పంపిణీ చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించేసిందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనులు చెరువులలో కుంటలలో చేపలు పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే చేప పిల్లలను పంపించేసింది అని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలలో చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణల కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. గత ప్రభుత్వా మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని, ముదిరాజులు రాజకీయంగా ఎదగడానికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కేటాయించి సభలకు పంపించిందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో రామకృష్ణ, మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యకార కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రాజేంద్రప్రసాద్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి



కాటారం, అక్టోబర్ 04, మేజర్ సూర్య న్యూస్: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన పూసాల రాజేంద్ర ప్రసాద్ ను కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శాలువతో సన్మానించారు. శుక్రవారం కరీంనగర్ లోని అమ్మవారి ఆలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలవగా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎన్నికైనందున సంతోషం వెలుబువచ్చి శాలువతో సత్కరించారు. రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని బండి సంజయ్ సూచించారని రాజేంద్రప్రసాద్ తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్4, మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్‌నాయకులు నూకల నరేష్ రెడ్డి శుక్రవారం సాయంత్రంకన్నుమూశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయగూడెం గ్రామానికి చెందిన ఆయన ఇటీవల గుండెపోటు కు గురయ్యారు.ఈ క్రమంలోనే హైదరాబాద్లోని స్టార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నరేష్ రెడ్డి మృతి చెందారు. డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలకంగా పని చేసిన ఆయన 1994లో డోర్నకల్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి పోటీ చేశారు.1999లో తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థి అయిన రెడ్యానాయక్ చేతిలో ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు టీఆర్ఎస్ లో చేరిన ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా టీఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జిగా కూడా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ఆహ్వానంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. డోర్నకల్ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన మరణం పై పలువురురాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

# డిజిటల్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు సర్వేను అకస్మిక తనిఖీ



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 4 మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డులో జరుగుతున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిలవ రాజయ్య, తోట సుగుణ ల గృహాల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డును పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి సర్వే చేపట్టినట్లు తెలిపారు. సర్వేలో కుటుంబంలోని మహిళ పేరు, భర్త, పిల్లల వివరాలు, ఆధార్ కార్డు నెంబర్లు, ప్రస్తుత వయస్సు తదితర వివరాలు సేకరిస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని ఆయన సూచించారు. బుర్రకాయలపల్లిలో 161 గృహాలు, మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు లో 181 గృహాల్లోని ప్రజల సమాచారం సేకరణ చేస్తున్నామని అన్నారు. సర్వేలో ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ



కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట అక్టోబర్ 04(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజి టల్ కార్డు సర్వేను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ కుటుంబ సర్వేను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు.అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలోని వ్యవసాయ వరి పంటను జిల్లా కలెక్టర్ సత్య శారద పరిశీలించారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏ ఒక్క రైతు కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకూడదని ధాన్యం కొనుగోలు సెంటర్ల పరిశీలనలో భాగంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు ప్రస్తుతం వరి పంట ఏ దశ లో ఉంది,ఎప్పటిలోగా వరి కోతకు రావచ్చు అనే విషయంపై వ్యవసాయ రైతును ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత పరిస్థితిని బట్టి వరి పొలాలు ఎప్పటి వరకు కోతకు రావచ్చు అనే విషయం పై ఎ. ఇ. ఓ మానస ను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు చర్యలు నిమిత్తం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, మున్సిపల్ కమిషనర్ జొనా తదితరులు పాల్గొన్నారు

# పలువురు సీనియర్ సివిల్ న్యాయమూర్తుల బదిలీలు

వరంగల్ లీగల్: అక్టోబర్ 4: మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ, వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న పలువురు సీనియర్ సివిల్ న్యాయమూర్తులను బదిలీ చేస్తూ ఈ మేరకు శుక్రవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హనుమకొండ ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న క్షమ దేశ్ పాండే ను ఇక్కడే జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శిగా బదిలీ చేయగా ,ఈమె స్థానంలో ఇక్కడి మొదటి అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జే ఉపేందర్ రావు ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తిగా బదిలీ చేశారు. ఈయన స్థానంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వి ఉష క్రాంతి బదిలీపై వస్తున్నారు. అలాగే ఖాళీగా ఉన్న హనుమకొండ జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట నుండి న్యాయమూర్తి సంపత్ రావు చందన బదిలీపై వస్తున్నారు. కాగా వరంగల్ జిల్లా అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఎం సాయి కుమార్ ను ఇక్కడే వరంగల్ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శిగా బదిలీ చేశారు. కాగా ఈయన స్థానంలో యాదాద్రి జిల్లా రామన్నపేట నుండి న్యాయమూర్తి ఏ ప్రదీప్ బదిలీపై వస్తున్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పరకాల, అక్టోబర్ 04, మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాల వర్తింపుకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం చేపట్టిన సర్వేను సమగ్ర వివరాలతో వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో పైలట్ ప్రాజెక్టుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. పైలట్ ప్రాజెక్టుగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే ను ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేకు సంబంధించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అదేవిధంగా యూపిహెచ్ సి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన



ప్రభుత్వ స్థలాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ,ఇతర అధికారులు పాల్గొన్నారు.





# నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలి

## ఫిల్టర్ బెడ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన

## నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్4 సూర్య: వరంగల్ నగర ప్రజలకు నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు నీటి నాణ్యత నిర్ధారణ ను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధర్మా సాగర్ నుండి వచ్చే నీటి లో (రా





వాటర్) మలినాలు తొలగించడానికి అందులో కలిపే రసాయనాల మోతాదును మేయర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి లో మురికిసాంద్రత పెరిగినందున ఆలం తో పాటు క్లోరిన్ యొక్క డోసు పెంచి శుద్ధికరించాలని నీటి నాణ్యత ఆధారం గా కార్బన్ ను జత చేయాలని సూచించిన మేయర్ సుధారాణి.ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు.అంతకు ముందు నీటి నాణ్యత నిర్ధారణకు నిర్వహించిన పరీక్షలను మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాస్, డి ఈ లు రంగారావు,కృష్ణమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న మహిళ ఉద్యోగులు, సిబ్బంది

## ఆటపాటలతో సందడి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 04 మేజర్ న్యూస్: బతుకమ్మ పండుగ వేడుకలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి.మహిళా, వైద్యులు



ఉద్యోగులు సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేడుకల్లో పాల్గొన్నారు ఆసుపత్రి



ప్రాంగణంలో రంగురంగుల బతుకమ్మలతో సందడి చేస్తూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మ వేడుకల అనంతరం సూపరింటెంట్ డాక్టర్ కోడూరు నవీన్ బతుకమ్మ పండుగ విశిష్టతను చాటుతూ మహిళ వైద్యులకు ఉద్యోగులకు సిబ్బందికి గాజులను బహుకరించారు. అనంతరం సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ నాయకులు సిగ్గు లేకుండా ధర్నాలు చేస్తున్నారు

## హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దుతాము

## పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్4,మేజర్ న్యూస్(సూర్య):దసరాలోపు అర్హులైన ప్రతీ కుటుంబానికి హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు, పెన్షన్ లు అందించనున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జఫర్గడ్, లింగాల ఘనపూర్ మండలాలకు చెందిన 71మంది లబ్ధిదారులకు 19లక్షల 54వేల



500రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలోనే ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీల ద్వారా దాదాపు 1000మంది లబ్ధిదారులకు 10కోట్ల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేసినట్లు తెలిపారు. దీన్ని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం విషయంలో ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో అర్థం అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన మార్గదర్శకాలు జీవో రూపంలో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 నుండి 5వేలకు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కమిటీ లను ఏర్పాటు చేసి కమిటిల ద్వారానే నిజమైన లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అన్నారు. కాంట్రాక్టర్లు లేకుండా నేరుగా లబ్ధిదారులకు 3విడతలలో 5లక్షల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు. మూసి నది ప్రక్షాళన పై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయని అన్నారు. నిజమైన పేదలు స్వచ్ఛందంగా వెళ్తుంటే వారికీ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లేకపోతే ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టిస్తామని ప్రకటించిందన్నారు. కాని కొన్ని పార్టీలు వెళ్లే వారిని అడ్డుకొని రాజకీయలు చేస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అన్నారు. కొన్ని రాజకీయం పార్టీలు ఎలాంటి ఎజెండా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పు పట్టడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరంలో 42 లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణమాఫీ జరిగిన దాఖలాలు లెవని వ్యాఖ్యానించారు. బీజేపీ నాయకులు సిగ్గులేకుండా ధర్నాలు చేస్తున్నారని బీజేపీకి రైతులపై నిజంగా ప్రేమ ఉంటే దేశవ్యాప్తంగా రైతు రుణ



మాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతీ ఒక్కరి కుటుంబాలాలో సంతోషాలు నింపాలని, సుఖశాంతులు నెలకొల్పాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,చిల్పూర్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా నాయకులు అంబటి కిషన్ రాజు,తెల్లాకుల రామకృష్ణ, సింగపురం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



## అభివృద్ధి పనులు పూర్తి చేసి నివేదికలను సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

## జిల్లా అభివృద్ధి పై అధికారులతో సమీక్షా సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్4,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీరాజ్ రోడ్లు, వంతెనలు, భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, ట్రైబల్ వెల్ఫేర్ తదితర విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలలో స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాలలో మరమ్మత్తులు, పెయింటింగ్స్, తదితర పనులను పూర్తి చేయాలన్నారు.అన్ని విభాగాల అభివృద్ధి పనులు పూర్తి చేసి నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని, సిసిఐ సూచనల మేరకు జిల్లాలో (ఆరు) జిన్నింగ్ మిల్లుల ద్వారా కొనుగోలు



చేయడం జరుగుతుందని, అట్టి కేంద్రాలను తనిఖీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాల అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ.ఈ లు భీమ్లా నాయక్, విద్యాసాగర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, టీజీ డబ్ల్యూ ఈఈ నరేందర్, డి ఎం ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణేశ్వరిగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

### అమ్మ వారికి ప్రత్యేక పూజలు

### నిర్వహించిన పీఠాధిపతి మాదవానంద సరస్వతి

హనుమకొండ, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు శుక్రవాం శ్రీ భద్రకాళి అమ్మ వారు అన్నపూ ర్ణేశ్వరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తిం చిన పిమ్మట అర్చకులు అమ్మ వారిని అన్నపూర్ణశ్వరిగా అలంకరించారు. అమ్మ వా రికి ఉద యం బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారా ధానలు నిర్వహిం చారు. ఉదయం మకర వాహన సేవ సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు. తొగుట ఆశ్రమం పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి దేవా లయానికి విచ్చేసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన స్వామి వారికి దేవాలయ కార్యనిర్వాహణాధికారి శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చ కులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం , మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. మాధవానంద సరస్వతి స్వామి అమ్మ వారి పూజనంతరం దేవాలయ ప్రాంగణంలో భక్తులను ఉద్దేశించి తమ అనుగ్రహ బాషణం చేశారు. వందలాదిగా భక్తులు స్వామి వారు తమ అనుగ్రహ భాషణం చేస్తున్నంత సేపు ఒక దివ్యానుభూతికి లోన య్యారు. అదేవిధంగా అమ్మ వారిని మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్లు దర్శించుకున్నారు



# నిత్య శ్రామికులు.. పారిశుద్ధ్య కార్మికులు




**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లాలో ఘనంగా జరిగిన**

**స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు**

**రాష్ట్రస్థాయిలో జిల్లాకు దక్కిన మొదటి స్థానం**

**జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులందరికీ పూర్తైన ఇన్సూరెన్స్ వర్తింపు**

**జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

**స్వచ్ఛతా హీ సేవా - 2024 ముగింపు కార్యక్రమం సందర్భంగా**

**కలెక్టరేట్ లో 60 మంది పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానం**




జనగామ అర్బన్, అక్టోబర్ 4 ,మేజర్ న్యూస్ (సూర్య): సెప్టెంబర్17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా - 2024 ముగింపు కార్యక్రమం శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడూతూ పంచాయతీ కార్యదర్శులతో మల్టీపర్పస్ వర్కర్ లకు ఇన్సూరెన్స్ ప్రక్రియను పూర్తి చేశామని, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వరకు అన్ని మ డలాలకు చెందిన 1200 మల్టీపర్పస్ వర్కర్ లకు ఇన్సూరెన్స్ కల్పించామన్నారు. దీంతో రాష్ట్రస్థాయిలో మల్టీ పర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స్ కల్పించడంలో మొదటి స్థానం సంపాదించామన్నారు.అలాగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపులను నిర్వహించామని, క్యాంపులో చూపెట్టుకున్న మల్టీపర్పస్ వర్కర్ లు దాదాపు అందరూ ఆరోగ్యంగా ఉన్నారని, ఇలాగే ఎప్పుడూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకువాలన్నారు.క్యాంపులో విధులు నిర్వహించిన ఆశ వర్కర్ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఉపాధి హామీ పనుల్లో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తిని ముందు కూడా కొనసాగించాలన్నారు.అదే విధంగా స్త్రీ నిధి రుణాల రికవరీకి సంబంధించి 3 కోట్లు వసూలు చేశారని, మిగతా 13 కోట్ల రికవరీ కూడా పూర్తి చేయాలన్నారు. తద్వారా మరిన్ని రుణాలు మహిళలకు అందజేయగలమని, రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ నిధి రుణాల వసూలులో టాప్ పదవ స్థానంలో ఉన్నామన్నారు.ఇందుకు సహకరించిన ఏపీఎంలు, సీసీలను అభినందించారు.అదే విధంగా వచ్చే మూడు నెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన మండలాల రెవెన్యూ అధికారులను, పంచాయతీ కార్యదర్శులను ఎంపిక చేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మహిళా శక్తి పథకంలో రాష్ట్రం లో మన జిల్లా టాప్ నాలుగవ స్థానంలో ఉన్నామని, ఇప్పటివరకు రుణాల రికవరీ ప్రక్రియలో 60 శాతం పూర్తి చేశామని, త్వరలో వంద శాతం పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని గ్రామాలను ఆరోగ్యవంతంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత 15 రోజులుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా పరిశుభ్రతకు సంబంధించిన 9200 వివిధ రకాల పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించామన్నారు.విద్యార్థులకు, ప్రజలకు, ఇలా ప్రతీ ఒక్కరికి వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించామన్నారు.జిల్లా లోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికి కొనసాగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, మల్టీపర్పస్ వర్కర్ లు తమ అనుభవాలను తెలియజేశారు.ప్రతీ మండలానికి అయిదుగురు చొప్పున మొత్తం 60 మంది మల్టీపర్పస్ వర్కర్ లనుఎంపిక చేసి, వారిని శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అలాగే స్త్రీ నిధి రుణాల రికవరీకి కృషి చేసిన వీఓలు, ఏపీఎంలను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. అంతకుముందు ఉపయోగించి వృథాగా పారవేసే పదార్థాల నుంచి అందమైన, ఉపయోగకరమైన, విలువైన, ఇంట్లో అలంకరణకు ఉపయోగించే వస్తువులుగా తీర్చిదిద్దినందుకు...మొదటి బహుమతి కేజీబీవీ నర్మెట, రెండవ బహుమతి జెడ్పీహెచ్ఎస్ దేవరుప్పుల, తృతీయ బహుమతి కేజీబీవీ బచ్చనపేట విద్యార్థులు గెలుపొందారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ ముగింపు కార్యక్రమంలో వాటిని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సరిత, డీపీవో స్వరూప, డిఆర్డీఓ పీడీ వసంత, డిఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, ఎస్బీఎం కో - ఆర్డినేటర్ కరుణాకర్, ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మల్టిపర్పస్ వర్కర్ లు, తదితరులు పాల్గొన్నారు.







# డిఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి ,అక్టోబర్ 4 , మేజర్ న్యూస్ (సూర్య): డిఎస్సీ లో ఉత్తీర్ణత పొంది 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా సజావుగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఎంతమంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నారని,ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారని, ఒక్కొక్కరికి ఎంత సమయం పడుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఫోన్ ద్వారా సమాచారం అందించి ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు.ఈ పరిశీలన ప్రక్రియ అక్టోబర్ 5వ తేదీ లోపు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 301 పోస్టులకు గాను 903 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల లను 15 బృందాల ద్వారా ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తున్నామని,ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ వెంట డిఈఓ జ్ఞానేశ్వర్, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.





# బతుకమ్మ సంబరాలను భావితరాలకు పంచాలి




## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 4 (మేజర్ న్యూస్): ప్రకృతిని పూజించడం, ఆరాధించడం తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనమని బతుకమ్మ సంబరాలను భావితరాలకు అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ అన్నారు. శుక్రవారం ములుగు కోర్ట్ ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ములుగు జిల్లా ప్రధాన






న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి. కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి, రామ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, జే. సౌక్య అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. వినయ్ కుమార్, జనరల్ సెక్రటరీ కన్నోజు సునీల్ కుమార్, పిపి శ్యామ్ ప్రసాద్, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కాన్స్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా డిపిఓ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

పరకాల, అక్టోబర్ 04, మేజర్ న్యూస్: ములుగు జిల్లా డిపిఓ దేవరాజు కుటుంబాన్ని మంత్రి సీతక్క శుక్రవారం పరామర్శిం చారు. పరకాల పట్టణానికి చెందిన ఒంటేరు దేవరాజు ములుగు జిల్లా డిపిఓగా విధులు నిర్వహిస్తున్నారు. ములుగు డిపిఓ దేవరాజు తండ్రి ఒంటేరు సారయ్య మృతి చెందారు. విషయం తెలుసు కున్న మంత్రి సీతక్క డిపిఓ దేవరాజు కుటుంబాన్ని పరామ ర్శించి సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, మడికొండ సంపత్ కుమార్, పంచగిరి జయమ్మ, మార్కెట్ కమిటి డైరెక్టర్ దాసరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# నర్సక్కపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు

### సీజనల్ వ్యాధులు తగ్గు ముఖం పట్టాయి
### మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి

పరకాల రూరల్ అక్టోబర్ 4 మేజర్ న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి ఆదేశానుసారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి వైద్యాధికారి డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో నడి కూడ మండలం నర్సక్కపల్లి గ్రామం లో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గత రెండు నెలల నుండి హనుమకొండ జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నాయి. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు స్థానిక వైద్యాధికారి ఆధ్వర్యంలో నడికుడ మరియు పరకాల మండల పరిధిలో గల ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించడం జరుగుతున్నది.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు దోమలు కుట్టకుండా, మరియు పుట్టకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని మురికినీటి నిలువలు, వర్షపు నీటి నిలువలు గాని ఉంటే ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని దోమలు ఉత్పత్తి కాకుండా చూసుకోవాలని కోరారు. ప్రజలు జ్వరం మారిన పడితే బయపడాల్సిన అవసరం లేదని వెంటనే స్థానిక ఏ ఎన్ ఎం ను గాని హెల్త్ అసిస్టెంట్ గాని ఆశా కార్యకర్తలను గాని సంప్రదించాలని తక్కువగాని పక్షంలో రాయపర్తి పి. హెచ్ సి కి గాని లేకుంటే పరకాల సివిల్ ఆసుపత్రి ని సందర్శించి చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో నర్సక్కపల్లి గ్రామం నుండి 110 మందికి నేడు చికిత్స రక్తపరీక్షలు మరియు వైద్య



ఆరోగ్య విద్య అందించడం జరిగింది. చాలా మట్టుకు నడికూడ మండలం పరకాల మండలంలో జ్వరాలు తగ్గినాయని కానీ దోమలు ఎక్కువగా ఉన్నం దున దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు దీప దేవేందర్ గౌడ్ స్థానిక పిహెచ్సి ఆరోగ్య విస్తరణ అధికారి రాజకుమార్ మరియు హెల్త్ అసిస్టెంట్లు వేణుగోపాల్, శ్రీనివాస్.శ్రీధర్.ఏఎన్ఎం కల్పన. స్థానిక గ్రామ సెక్రెటరీ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 04, మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలనిహనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి కొనుగోలు చేసే ధాన్యం ప్రక్రియకు సంబంధించి వ్యవసాయ, పౌర సరఫరాలు, డీఆర్డీవో ఐకేపీ, మార్కెటింగ్, తూనికలు- కొలతలు, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లుల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ఏవైన ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదికను అందజేయాలన్నారు. టాస్క్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, సమస్యల పరిష్కారానికి కమిటీ చర్యలు చేపడుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. కింది స్థాయి వరకు ధాన్యం కొనుగోలు నిర్వహణ సంబంధించిన అంశాలు తప్పకుండా తెలుపాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అదనంగా కావాల్సి వస్తే వాటి వివరాలను అందజేయాలన్నారు. పేమెంట్ ఆలస్యం కాకుండా అధికారులు డేటా ఎంట్రీ కోసం ఆపరేటర్లను ఏర్పాటు చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలు సందర్భంగా వాటిని వేరువేరుగా ఏర్పాటు చేయాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ తెలిపేలా బ్యానర్ ని ఏర్పాటు



చేయాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతాన్ని కొలవాలని, ప్యాడి క్లీనర్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, టెంటు తప్పనిసరిగా ఉండాలన్నారు. 33 రకాల ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఒక డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన వ్యక్తిని నియమించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో హార్వెస్టర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించాలని ఆర్టీవోలకు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, పౌర సరఫరాల, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ధాన్యం నింపిన సంచులలో సన్న రకానికి ఎర్ర ధారం, దొడ్డు రకానికి ఆకు పచ్చ ధారంతో కుట్టు వేయాలని ఆదేశించారు. ధాన్యము కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, డిఆర్డీవో నాగ పద్మజ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఉమారాణి, ఇతర శాఖల అధికారులు, తహసిల్దార్లు , పలు రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.




## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 04, మేజర్ న్యూస్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వాటిని క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఆ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ పురోగతి, వాటికి సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రతి బృందం రోజుకు ఇరవై దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను అదే రోజు అందజేయాలన్నారు. ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన అధికారుల బృందాలలో కొందరు ఇటీవల బదిలీ కాగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బదిలీ అయిన వారి స్థానంలో కొత్తగా వచ్చిన వారికి తగిన తర్ఫీదు ఇచ్చి క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన కోసం రెవెన్యూ, మున్సిపల్, సాగునీటిపారుదల శాఖల అధికారులతో 23 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా ఎల్ఆర్ఎస్ నోడల్ అధికారి కె. శంకర్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రడెకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ లీకేజీ... కలుషితమవుతున్న తాగునీరు...!

### మండల పరిషత్ కార్యాలయం ముందు ప్రధాన రహదారి పక్కనే వృధాగా పోతున్న తాగునీరు

### పట్టించుకోని సంబంధిత అధికారులు

చెన్నారావుపేట అక్టోబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): పైప్ లైన్ లీకేజీకి గుర వడంతో తాగునీరు కలుషితమవుతున్న సంఘటన చెన్నారావుపేట గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చెన్నారావుపేట-నర్సంపేట కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన తెలంగాణ తల్లి విగ్రహం ముందే పైప్ లైన్ లీకేజీకి గురై త్రాగునీరు





కలుషితమవుతుంది. పోలీస్ స్టేషన్ లో ఉన్న గ్రామపంచాయతీ బావి నుండి మంచినీటి ట్యాంకుకు త్రాగునీటిని సరఫరా చేస్తున్న ప్రధాన పైప్ లైన్ లీకేజీకి గురైంది. దీంతో త్రాగునీరు చెన్నారావుపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కనుండే వృధాగా పోతుంది. అంతేకాకుండా లీకేజికి గురైన ప్రాంతం వద్ద నీళ్లు నిలిచి తాగునీరు మొత్తం కలుషితమవుతున్నాయని అందులోనే కుక్కలు పడుకుంటున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అంతేకాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండే నిత్యం అధికారులు అటు ఇటు రాకపోకలు కొనసాగిస్తున్నారని ఈ పైప్ లైన్ లీకేజీ వారికి కనపడటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీకేజీకి గురై త్రాగునీరు కలుషితమవుతుందని పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బందికి ఎన్ని మార్లు తెలిపినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ లీకేజీకి మరమ్మత్తులు చేపట్టి త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని కాలనీవాసులు, పలువురు కోరుతున్నారు.



## మాధవనగర్ కాలనిలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

చెన్నారావుపేట అక్టోబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని ఎల్లాయగూడెం మాధవనగర్ కాలనిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను మాధవనగర్ కాలనిలో గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుర్గ మాత ఆశీస్సులు అందరికి ఎల్లప్పుడూ ఉండాలని ఆడపడుచులందరు బతుకమ్మ, విజయద శమి సంబురాలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత జల్లె బాలకృష్ణ - రాజేశ్వరి దంపతులు, సౌరపు సాంబరాజు, పోతరాజు రవి వర్మ, సదిరం వినయ్, భాస్కర్, మంచాల జై రామ్, భాషపాక పున్నం, పోత రాజు దిలీప్, ప్రసన్న కుమార్, హరినాథ్, వాసు, పృథ్వి రాజ్, అజ్జు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డ్ సర్వే తీరును పరిశీలించిన ఆర్డీవో



దుగ్గొండి అక్టోబర్ 4( మేజర్ న్యూస్): మండలంలోని మధిర మందపల్లి గ్రామంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే తీరును శుక్రవారం పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు జారీ చేయడం జరిగింది. పెండ్లి అయినటువంటి వారిని విడదీసి కొత్త ఫామ్ రాయమని తెలి పారు. సర్వేపై సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎంపీడీవో డాక్టర్ అరుంధతి, ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సహకార సంఘాల ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక భూమిక**

**భీమా పథకం ద్వారా సహకార**

**సంఘాల సభ్యులకు 5 లక్షల ప్రమాద భీమా**

కాజీపేట అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా చేపపిల్లల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలానే ఉద్దేశ్యంతో చేప పిల్లలను ఉచితంగా పంపిణి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవా రం కాజిపేట ఫాతిమానగర్ లోని వడ్డేపల్లి పెద్ద చెరువులో జిల్లా మత్స్యకారుల శాఖ అధికారులతో కలిసి చేప పిల్లలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2024-25 సంవత్సరానికి గాను 13.19లక్షల చేప పిల్లలను 100 శాతం సబ్సిడీ పై సరఫరా చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 5 మత్స్యకార సహకార సంఘాల సొసైటీలు ఉన్నాయని, వడ్డేపల్లి పరిధిలోని 4 చెరువులలో 4.38లక్షల చేప పిల్లలను పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి యేట అక్టోబర్ మాసంలో చేపపిల్లను పంపిణి చేయడం జరుగుతుందని గతంలో మహానగరంలో సుమారు 700 ల చెరువులలో పంపిణి చేసే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ముఖ్యమమంత్రి రేవంత్





రెడ్డి నాయకత్వంలో 811 చెరువులలో పంపిణికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇప్పటికే ఆక్రమిత చెరువులు, కుంటల పై హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణ జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ లో కూడా రెవిన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులకు కచ్చితమైనా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చెరువులు అనగానే కాకతీయుల నాటి ఆనవాళ్లకు ప్రతీక అని, ప్రజలందరు సహకరిస్తే చెరువులు, కుంటలు తిరిగి పునర్ వైభవం వస్తుందని కోరారు. చేప పిల్లల పెంపకానికి ఉత్సహవంతులకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. మత్స్యకార సొసైటీ సభ్యులు కూడ చెరువుల పరిరక్షణలో తమ వంతు భాద్యత నిర్వార్తించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, సుధాకర్, పున్నం చందర్,మాజీ కార్పొరేటర్ లు సుంచు అశోక్, నాగరాజు, మత్స్యశాఖ సహకార సంఘాల నాయకులు నర్సింగ్, కోటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగరిక రమాకాంత్, లక్ష్మణ్, రమేష్, మహేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ చైర్మన్ దారబోయిన ప్రణయ్ దీప్, వైస్ చైర్మన్ సిరబోయిన్ సతీష్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, 60 వ డివిజన్ కాంటెస్టడ్ కార్పో రేటర్ మండల సమ్మయ్య, అడిషన్ కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శంకర్ రాథోడ్, జిల్లా మత్స్యశాఖ సంక్షేమ అధికారి నాగమణి, జిల్లా మత్స్యశాఖ సంఘాల ప్రమోటర్ బుస్స మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బసవరాజ్ సారయ్య ను కలిసిన కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి

కాశిబుగ్గ 04 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి దసరా వేడుకలు రావణాసుర వధ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగు ఏర్పాట్లు వెంటనే చేయించావలసిందిగా ఎమ్మెల్సీ నీ కోరారు.ఎమ్మెల్సీ సారయ్య వెంటనే స్పందించి ప్రభుత్వపరంగా తగిన ఏర్పాట్లు చేపిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా బసవరాజు సారయ్య మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ సుమితి తో తనకు ఎనలేని బంధం ఉందని తెలియజేశారు. సారయ్య ను కలిసిన వారిలో ఉత్సవ సమితి కన్వీనర్ బయ్యా స్వామి, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ , గుల్లపెల్లి రాజకుమార్, గోరంటల మనోహర్, గోరంట్ల రాజు, మార్తఆంజనేయులు ,రాచర్ల శ్రీనివాస్,సిద్దోజు శ్రీనివాస్,సిలువేరు థామస్,ఓం ప్రకాష్ కొలారియా, ఎరుకల రఘునారెడ్డి, గుర్రపు సత్యనారాయణ, కొరవి పరమేష్,వెలిశాల బాబు, రామయాదగిరి, ములుక సురేష్, తోట బాలరాజు, సిద్ధం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సురక్షిత నీరు అందించడమే లక్ష్యంగా బాల వికాస కేంద్రాలు

**మహిళా సంఘాలను ప్రోత్సహించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం**

**బాల వికాస కేంద్రాలు ప్రగతి పథ సోపానాలు**

గోవిందరావుపేట, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సంక్షేమంలో, సురక్షిత త్రాగునీరు అందించడంలో బాలవికాస చేస్తున్న సేవలు అభినందనీ



యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండల బుస్సాపూర్ గ్రామం నందు మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బాల వికాస మహిళా కేంద్రం తరుపున ఏర్పాటు చేసిన మంచినీటి కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షిత మంచి నీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కూడా మంచి నీటి కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ బాల వికాస కేంద్రాలు పల్లెల ప్రగతికి సోపానాలు అని, బాల వికాస కేంద్రాలు ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. అలాగే బాల వికాస కేంద్రాలు ముఖ్యంగా ప్రజలకు సురక్షిత మంచి నీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, అలాగే వితంతువుల సాధికారత, అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని ఉచిత విద్య అందించి ప్రయోజకులను చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వృద్దులు, నిరాశ్రయులకు అండగా నిలబడి వారికి ఆశ్రయాన్ని ఇస్తుందని,



కరోనా సమయంలో కూడా వారు కరోనా గురించి అవగాహన కల్పిస్తూ, కరోనా రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో అందరికీ తెలియజేస్తూ, కరోనా బారిన పడిన వారిని ఎలా చూసుకోవాలి అని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ, ప్రజలందరికీ అండగా నిలబడింది బాల వికాస కేంద్రం అని అన్నారు. బాల వికాస కేంద్రం ఏర్పాటు చేసిన సురక్షిత మంచి నీటి కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి జవహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, బాల వికాస ఎండి మదన్ మోహన్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ బాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత క్రాంతి, బేతి దేవేందర్ రెడ్డి, పాలెం యాదగిరి, రాజబాబు, గంప సురేష్, మర్కాల రాజశేఖర్ రెడ్డి, బండపెల్లి శివుడు, దీకొండ భరత్, తుమ్మల శివ, బాల వికాస మహిళా కేంద్రం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# శ్వేతార్కను దర్శించుకున్న యతీశ్వరులు

## బ్రహ్మాచారి మాతగా అలంకరణ



కాజీపేట అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట పట్టణ ఇలవేల్పు అయినటువంటి స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో శారదయ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు బ్రహ్మాచారి అలంకరణతో దర్శనమిచ్చింది మరియు గాయత్రి మాత అలం కరణతో గాయత్రి మాత పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ పీఠాధిపరులు మరియు మదనానంద సరస్వతి పీఠాధిపరులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి దేవాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ మరియు దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ అర్చక బృందం చే పూర్ణ కలశంతో మంత్రోచ్చారణ నడమ స్వాగతం పలికారు దేవాల యంలో ఉన్న అన్ని 29 దేవత మూర్తుల దర్శించుకుని ప్రధాన దేవాలయం వద్ద పూజలు నిర్వహించుకొని ప్రాతక్కాల సమయంలో గురుపాదుకాపూజ నిర్వ హించుకొని మరియు అనుగ్రహ భాషను అందించారు. అనంతరం వచ్చిన దేవాలయ కార్యకర్తలకు భక్తులకు సిబ్బందికి ఆశీర్వచన స్వామివారి ప్రసాదం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ, రమాదేవి, ఉమాదేవి, ఉమారాణి, అరుణ, కల్పన, సునంద, కవిత, హేమలత, మంజుల, జయమ్మ, పాక పవన్ కుమార్, కమ టాల భాస్కరరావు, తుమ్మ శ్రీనివాస్, దేవులపల్లి సదానందం, జక్కు రమేష్ బుర్ర సాయిరాం మహేష్ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పి ఆర్ ఓ మనీ, ఎలక్ట్రికల్ మేనేజర్ శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, శ్రీనివాసరావు, పద్మ, అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి, మనోజ్ కుమార్ త్రిపాఠి, రోహిత్ కుమార్ త్రిపాటీ, హర్షిత్ కుమార్ త్రిపాటి, హరికృష్ణ స్వామి, రాకేష్ శుక్ల తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ఆటో డ్రైవర్లకు లైసన్లు అందజేత

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిపి.అంబర్ కిషోర్ ఝా

### ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు



వరంగల్ క్రైం అక్టోబర్ 4 సూర్య న్యూస్: కాజీపేట పరిధిలోని ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసులు అధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం ఎర్పాటు చేసిన అవగాహన సదస్సులో లైసెన్స్ లేని డ్రైవర్లకు లైసెన్స్ ఇప్పించాలని వరంగల్ పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ ఝా దృష్టికి తీసుకు వచ్చారు. సూదీర్ఘ కాలంగా ఆటో నడు పుతున్న లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు లైసెన్సులు అందించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని 35మంది ఆటో డ్రైవర్లకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా శుక్రవారం లర్నింగ్ లైసెన్లను అందజేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లను సమన్వయం చేసుకుంటూ, లైసెన్సుక్కు కావల్సిన దస్త్రాలను సమకూర్చి ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేయడంలో కృషి చేసిన ట్రాఫిక్ ఏసిపి సత్యానారయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాటి.నాగబాబు, ఎస్.ఐ ఉమాకాంత్తో పాటు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఛలాన్లతో వాహనదారులను ఇబ్బంది పెట్టడం ట్రాఫిక్ పోలీసులు అభిమతం కాదని, వాహన దారులతో పాటు, ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ట్రాఫిక్ పోలీసులు ప్రధాన లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో ట్రై సిటీ పరిధిలోని లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు సైతం లైసెన్సు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# నాణ్యత లేని నిత్యవసర సరుకులు

### జోరుగా సాగుతున్న జీరో దందా

### పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్




టేకుమట్ల అక్టోబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న కిరాణా షాపుల్లో నాణ్యత లేని నిత్య వసర సరుకులు విక్రయిస్తూ వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండల కేంద్రానికి మండలంలోని గ్రామాల ప్రజలే కాక చిట్యాల,మొగుళ్లపల్లి మండలాల ప్రజలు నిత్యవసర సరుకులు కొనుగోలు కోసం నిత్యం టేకుమట్లకి వస్తూ ఉంటారని, ఇదే అదునుగా చూసిన టేకుమట్ల కేంద్రంలోని కిరాణా షాపులు యజమానులు నాసిరకం సరుకులను విక్రయిస్తూ ఉన్నారని, ఇంతగా టేకుమట్ల మండల కేంద్రంలో జీరో దందా కొనసాగిస్తున్న సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్ మామూళ్ల మత్తులో పడి పర్యవేక్షణ నామమాత్రంగా చేస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీ గ్రేడ్ సరుకులకు కూడా ఏ గ్రేడ్ సరుకులు లాగానే ధరలు నిర్ణయిస్తూ ప్రజల సొమ్మును దోసేసుకుంటున్నారని, సరుకుల అమ్మకాలలో ఆయా షాప్ లో యజమానులు ఇ స్టారితిగా ధరలు నిర్ణయిస్తూ విక్రయిస్తున్నారని దీనికి అంతటికి కారణం ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపమే అని తక్షణమే సంబంధిత అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్ను సస్పెండ్ చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కసర వేణి కుమారు, సాద శ్రీనివాస్, సెరిపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 04, మేజర్ న్యూస్ సూర్య:ధాన్యం దిగుబడి అంచనా మేరకు కొనుగోళ్లకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వ్యవసాయ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకార పరిశ్రమలు, డిఆర్డీఏ శాఖల అధికారులతో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, కొనుగోలు కేంద్రాలల్లో సౌకర్యాలు కల్పన, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణా తరగతులు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105650 ఎకరాల్లో వరి సాగు జరిగిందని దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా మేరకు 300 కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వరి కోతలు ప్రారంభాన్ని బట్టి కోనుగోలు చేసేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. గత సంవత్సరం ఏ ఏ కేంద్రాల్లో ధాన్యం ఎక్కువ వచ్చిందో అంచనా ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు.ప్రభుత్వం సన్న ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించినందున సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు విడివిడిగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రత్యేకంగా నంబర్లు వేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం రాములు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ డిఎం కనక శేఖర్, పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ రెడ్డి, డిఆర్డిఏ డిపిఎం రవి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరేళ్తున్నారా జాగ్రత్త !



గీసుగొండ అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) దసరా పండగ సెలవులకు తమ సొంత ఊరు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని గీసుగొండ సీఐ బాబులాల్ సూచించారు.ఇంట్లో ఉన్న విలువైన బంగా రు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకో వాలని,లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని అన్నారు.సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిదని, ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వలని సూచించారు.

# ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి నిధుల కేటాయించాలి..





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్(సూర్య):ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ని కలవడం జరిగింది. స్టేడియం అభివృద్ధికి సంబంధించి కావాల్సిన నిధులు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపీ కి వినతిపత్రం అందజేశారు దీనికి ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ స్టేడియం అభివృద్ధి కోసం 30 లక్షల రూపాయలు ఇవ్వడానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కి అసోసియేషన్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డోలి సత్యనారాయణ,ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు రాచకొండ ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆవునూరి రవి, కాసిం, మేడ వెంకటేశ్వర్లు రాచకట్ల రవి, గంధసిరి మురళి పూజారి వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం. కలెక్టర్ కు సూసైడ్ నోట్.



**కురవి,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):**పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శుక్రవారం కురవి మండలం తట్టుపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వంగూరి నాగలక్ష్మి 30, గ్రామ పంచాయతీ కార్యాలయం లోనే పురుగుల మందు తాగింది. సిబ్బంది హుటాహుటిన మహబుబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అదే గ్రామానికి చెందిన దొంతు యాదగిరి అను వ్యక్తి గత కొంత కాలంగా వేధిస్తున్నారని పై అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని,తన చావుతోనైనా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు రాసిన సూసైడ్ నోట్ లో ఆరోపించింది. చికిత్స పొందుతున్న నాగలక్ష్మి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# రైతు రుణ మాఫీ 2 లక్షలు కానీ రైతుల ధర్నా

### ధర్నా లో పాల్గొన్న బి ఆర్ ఎస్ అతిరధ మహా నాయకులు

### ముఖ్య అతిథి గా హరీష్ రావు మధుసూదనా చారి

### ధర్నా నిర్వహించిన ఎర్రబెల్లి దయాకర్ రావు





తొర్రూరు అక్టోబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణ కేంద్రం లో అమ్మాపురం రోడ్ లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర తొర్రూరు మండల పార్టీ ఆధ్వర్యం లొ ఎర్రబెల్లి దయాకరరావు ఆధ్వర్యం లో రైతు రుణ మాఫీ 2లక్షల రూపాయల కానీ రైతుల తో మహా ధర్నా నిర్వించినారు. ధర్నా కార్యక్రమం లో ముఖ్య అతిథి గా మాజీ మంత్రి హరీష్ రావు మాజీ స్పీకర్ మధుసూదనా చారి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ జనగామ ఏం ఎల్ ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజ్య మాజీ ఏం పి మాలోత్ కవిత ఏం ఎల్ సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఏం ఎల్ ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి మరి కొందరు నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడు తూ రైతు రుణ మాఫీ పూర్తి గా చేయని ప్రభుత్వం కల్ల బొల్లి మాటలు చెప్పి పబ్బం గడుపు కుంటుందని అన్నారు రుణ మాఫీ చేసే వరకు రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు. వృద్ధాప్య పింఛను వికలాంగుల పెంచలేదు మహిళా లోకాని కి 2500 ఇవ్వలేదు ఏ పథకాన్ని పూర్తి గా చేయాలని దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు. ప్రజ ల కు అన్ని రకాలు గా కే సి ఆర్ అండ గా ఉన్నడ ని అన్నారు. ధర్నా కార్య క్రమంలో పాల కుర్తి నియోజక వర్గ నాయకులు రైతు లు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ప్రజా అవసరం కొరకు పోరాటం చేస్తామని పజల పక్షాన ఉంటామని. అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరు తో కొత్త నాటకం ఆడుతున్నడని అన్నారు. దయాకర్ రావు మాట్లాడు తు పాలకుర్తి నియోజక వర్గం లో ఏ అబివృద్ధి జరగటం లేదని అన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్..



కేసముద్రం,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని భ్యాక రాంతండ మాజీ సర్పంచ్ తల్లి వాకుడోత్ జామ్లి మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులర్పించి, మృతురాలి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేష్, కమటం శ్రీనివాస్,దీంకోండ వెంకన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, పిచ్చయ్య, గుండా వెంకన్న, మాజీ సర్పంచ్ రామన్న తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి 70 మందిని ఆహ్వానించిన ఎమ్మెల్యే మురళి నాయక్..





**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ మండల కేంద్రంలోని అయోధ్య గ్రామానికి చెందినటువంటి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కొల సత్యం,బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు,వెంకటేష్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే గ్రామ అధ్యక్షులు జినుక రవీందర్ అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్. పార్టీలో చేరినటువంటి ప్రతి కార్యకర్తకి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే ఎలాంటి గ్రూపు రాజకీయాలు చేయకుండా అందరూ కలసికట్టుగా పనిచేయాలని ఎవరు పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసిన ఉపేక్షించేది ఉండదని వారిపైన కఠిన చర్యని ఉంటాయి అందరూ క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి పని చేయాలన్నారు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సమకూచిత స్థానం కల్పిస్తామన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం.

## కలెక్టర్ కు సూసైడ్ నోట్.



**కురవి,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):**పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శుక్రవారం కురవి మండలం తట్టుపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వంగూరి నాగలక్ష్మి 30, గ్రామ పంచాయతీ కార్యాలయం లోనే పురుగుల మందు తాగింది.

సిబ్బంది హుటాహుటిన మహబుబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అదే గ్రామానికి చెందిన దొంతు యాదగిరి అను వ్యక్తి గత కొంత కాలంగా వేధిస్తున్నారని పై అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని,తన చావుతోనైనా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు రాసిన సూసైడ్ నోట్ లో ఆరోపించింది. చికిత్స పొందుతున్న నాగలక్ష్మి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## ఏఐసీటీయు ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా...

### వినతి పత్రం అందజేత..



కేసముద్రం,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో పనిచేసే కార్మికులందరికీ మార్కెట్ ఆదాయం నుండి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేస్తూ ఎఐసీటీయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ..కార్మికులు నిత్యం ఎన్నో ప్రమాదాల మధ్య పనిచేస్తున్నారని, వారి జీవిత రక్షణ కొరకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ కట్టాలని అన్నారు.దీనిని అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన పోరాటాలు చేపడతామని ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కు కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ కార్మికులకు ఒనగూరింది ఏమీ లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా కార్మికుల జీవన భద్రతకు మార్కెట్ ఆదాయం నుండి ఇన్సూరెన్స్ కట్టాలని కంచ వెంకన్న కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటియు నాయకులు ధారావత్ రమేష్, హమాలీల నుండి వేల్పుల వెంకన్న,నేరడ వీరస్వామి, గుగులోతు రాజు, కర్ణాకర్, కనకన్న,లచ్చన్న ధారావత్ వీరన్న,పి.వెంకన్న,అను తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల ఉదయ్ చందర్ కుటుంబాన్ని పరామర్శించిన మానుకోట ఎంపీ, ఎమ్మెల్యేలు





**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):-** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీనియర్ రాజకీయ నాయకులు, టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ ఇటీవలే గుండెపోటుతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరం ఉదయ్ చందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని ఇచ్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు జిల్లా,నియోజకవర్గ,పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## ఫ్రైడే డ్రైడే మరియు మెడికల్ క్యాంపును పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్..





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్(సూర్య):శుక్రవారం రెడ్డి బజార్ మరియు పులి గోపాల్ రెడ్డి నగర్ నందు నిర్వహించిన ఫ్రైడే డ్రై డే నుమరియు మెడికల్ క్యాంపును పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్రైనేజీని పరిశీలించి శుభ్రపరిచే విధంగా మున్సిపల్ సహకారం తీసుకోవాలని తెలిపినారు అలాగే 33 మందిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందన్నారు అలాగే జ్వరం బాధితులు లేరని తెలిపినారు జ్వరాలు తగ్గుముఖం పట్టాయని వ్యక్తిగత శుభ్రత అవసరమని కోరినారు అలాగే ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఇంటిముందు ఉన్న డ్రైనేజీని శుభ్రత పరిచే విధంగా మున్సిపల్ సిబ్బందికి తెలియచేస్తానని తెలిపినారు.అదేవిధంగా డ్రైనేజీ నందు తిమోపాస్ మరియు బ్లీచింగ్ వేయించడం జరిగిందన్నారు మీరు కూడా ఇంటి పరిసరాలందు ఇదేవిధంగా చేసుకోవాలని కోరినారుఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నితిన్ మరియు ఏ ఎన్ ఎం లలిత ఆశలు ఉపేంద్ర రమ లక్ష్మి ప్రజలు పాల్గొన్నారు

## శభాష్ నేరెళ్ళ శ్రీనివాస్..

### కన్న తండ్రిచే నూతన బేకరి ఓపెనింగ్ చేయించిన శ్రీనివాస్...



**కేసముద్రం,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):**ప్రతి చిన్న కార్యక్రమానికి సెలబ్రెటీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులను ముఖ్య అతిథిగా పిలిచి తమ స్టేటస్ ను చాటుకునే ఈ రోజులలో తన తండ్రి మాత్రమే తమ నాయకుడని,తనే మార్గదర్శి అని ,తండ్రి తోనే తన నూతన బేకరిని ప్రారంభింప చేయించిన నేరెళ్ల శ్రీనివాస్ పలువురికి మార్గదర్శకంగా నిలిచారు.కేసముద్రం మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల శ్రీనివాస్ వ్యవసాయ సమీపంలో హరీష్ బేకరిని ఏర్పాటు చేశారు. శుక్రవారం బేకరిని ప్రారంభించాల్సి ఉండగా సెలబ్రిటీ,ప్రజాప్రతినిధులు, నాయకులను పిలవకుండా తన తండ్రి నేరేళ్ళ లింగయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి బేకరీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎవరికైనా తమ తండ్రే తమ హీరో అని అన్నారు.ఈ సందర్భంగా బేకరీ ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు అతిథులు మాట్లాడుతూ..శ్రీనివాస్ లాంటి కొడుకుని కన్న లింగయ్య అదృష్టవంతుడని కొనియాడారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్...

### దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనకు సహాయాన్ని అందించిన సమ్మి గౌడ్...

### జగన్మాత 9 రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వాదం అందుకున్న సమ్మి గౌడ్...



**కేసముద్రం,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):**కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో జై జగన్మాత కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా విగ్రహ ప్రతిష్టాపనకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై మహిళలు,భక్తులు కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విగ్రహ దాతగా ముందుండి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న సమ్మి గౌడ్ ప్రతి రోజు అమ్మవారి అలంకరణలో భాగంగా తొమ్మిది రోజులకు పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఆ దుర్గామాత తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ తన తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కాట్రపల్లి గ్రామ ప్రజలను,యువత ను ప్రతి ఒక్క కుటుంబాన్ని అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా దుర్గామాత ఆశీర్వాదం ఉండాలని తల్లిని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు విగ్రహ దాతగా నిలిచి దుర్గామాతకు పట్టు వస్త్రాలు బహుకరించి మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కు, వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని, వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానానికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కొండపల్లి రాకేష్ రెడ్డి,బూర కనకయ్య గౌడ్,జల్లే యాకాంబరం,బూర సురేష్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్, శీలం మహేష్,సంతోష్, శ్రావణ్,ప్రకాష్,సుధాకర్, సాయి,వెంకన్న,రాజు, మహిళా మణులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం



గూడూరు అక్టోబర్4 మేజర్ న్యూస్ (సూర) మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దొణికెల కుమారస్వామి తల్లి సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, గ్రామ పార్టీ కార్యకర్తలు శుక్రవారం పరామర్శించి, రూ.6వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ. గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల రామన్న, మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, భూపతి శ్రీను, మేరుగు మధు, మహ్మద్ అలీ, కారింగుల శ్రీను, గడ్డం హరికృష్ణ, దారావత్ కీర్యా, బాదావత్ వీరన్న, మాజీ వార్డు మెంబర్ దేవేందర్, బాబ్లు, సాయి, రోహిత్, అజయ్, హరీశ్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల లో మిరప రైతులకు ట్రైనింగ్




**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):**–భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ మరియు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిశోధన సంస్థ జె.వి.ఆర్ రీసెర్చ్ స్టేషన్ అనుబంధంగా శుక్రవారం మల్యాల రైతు వేదికలో షెడ్యూల్ తెగల రైతులకు 'షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక సౌజన్యంతో' మిరప సాగులో మేలైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. హెచ్. సింగ్ మాట్లాడుతూ రైతులు మిరప తోటలో సాగులో తీసుకోవాల్సిన తీసుకోవలసిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. డాక్టర్ పొన్నం నరేష్ మాట్లాడుతూ నల్ల తామర యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, మిరప కోత అనంతరం చర్యలు గురించి రైతులకు సూచనలు చేశారు. షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికలో భాగంగా రైతులకు సూక్ష్మ పోషక మిశ్రమాలు, వేప కషాయం పొడి, జీవన ఎరువులు, విత్తనాలను బెంగళూరు ఉద్యాన పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పంపిణీ చేశారు. జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధనా సంస్థ అధినేత నాగరాజు మాట్లాడుతూ పంటల వైవిధ్యీకరణ పండ్లు కూరగాయలపహొంటల సాగుతోనే సాధ్యపడుతుందని రైతులు వివిధ రకాల పంటలను పండించుకోవడానికి అవసరమైన సాంకేతిక సలహాలు ఇవ్వడానికి జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారిహొజె మరియన్నహొమాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలలో కూడా తొలి నాలుగు సంవత్సరాలు మిరపను అంతర పంటగా సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త రాంబాబు, ఏఈఓ సరిత, 60 మంది ఎస్టీ రైతులు పాల్గొన్నారు.

# కల్వల జీపీ ని సందర్శించిన జడ్పీ సీఈఓ నర్మద..



కేసముద్రం,అక్టోబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జడ్పీ సీఈవో నర్మద శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ గ్రామంలోని అభివృద్ధి పనులు,నర్సరీలు,ఆరోగ్య ఉపకేంద్రమును,అంగన్ వాడీ కేంద్రమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, ఎంపీవో హరిప్రసాద్ తో పాటు అంగన్ వాడీ,ఆరోగ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ సంపదను బడా బాబులకు దోచిపెడుతోంది బిజెపి

**పేదల కోసం ప్రతినిత్యం పోరాడేదిఎర్ర జెండా మాత్రమే......**

**.....సిపిఎం జిల్లాకార్యదర్శిసాదుల శ్రీనివాస్**




నెల్లికుదురు అక్టోబర్4 మేజర్ న్యూస్(సూర్య) దేశంలో బిజెపి ప్రభుత్వం దేశసంపదనంతా బడాబాబులకుదోచిపెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండలంలోని మునిగలవీడుగ్రామంలోసిపిఎం గ్రామ శాఖఆధ్వర్యంలో బత్యం సత్యనారాయణ అధ్యక్షతన ఆరవ మహాసభను నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం మతకలహాలుసృష్టించి అరాచకత్వానికి పాల్పడుతున్నారనిఅన్నారు.దేశ సంపదనుబడా బాబులకు దోచిపెడుతూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు పేద ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు అందివ్వలేదని అకాల వర్షాలతో నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారంఅందివ్వడంలోజాప్యం చేయడం సరి కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పేద ప్రజలను సమీకరించిఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామనిఅన్నారు.పేద ప్రజలరక్షాన నిలిచేది పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని ఏ పాలక పార్టీలు కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గసభ్యులు గుణగంటి రాజన్న,మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు,ఈసంపల్లి సైదులు,బాబు గౌడ్,బోడమంగ్య,బోడ కిషన్,భూక్య బిచ్చ నాయక్,రామచంద్రు,రఘునాథ్,కే ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్యను ఇటీవలే హత్య చేయడంతో మృతి చెందిన విషయం తెలిసిందే.శోకసంద్రంలో మునిగిన వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కామినేని సురేష్ శుక్రవారం మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కష్టాలలో సైతం మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# పేదలకు అండ ఎర్ర జెండా.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు.**




కురవి అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): పేదలకు అండ ఎర్రజెండా మాత్రమే ప్రజాసమస్యల పరిష్కారానికై పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. శుక్రవారం కురవి మండలంలోని కందికొండ గ్రామ శాఖ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వంగూరి వీరయ్య ఆవిష్కరించారు. కొర్ని మల్లమ్మ , అంబటి పూడి అనిల్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం నుఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. వితంతులు, వృద్ధాప్య, వికలాంగుల పెంచిన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు 12 వేల సహాయం వెంటనే అమలు పరచాలని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 15వ తేదీ వరకు విస్తృతమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణ లేకపోవడం తో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పాలవుతున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తో యువతకుఉపాధి లేక దేశంలో నిరుద్యోగ నిర్మూలన పెను సవాలు గా మారిందన్నారు. ప్రభుత్వ భూములని అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వం ఆ భూమిని మరల ప్రభుత్వమే తీసుకోవాలని వారన్నారు అనంతరం నూతన శాఖ కార్యదర్శి గా కొర్ని రాములు ఎన్నుకున్నారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్, కట్లకృష్ణయ్య, పోతుగంటి మల్లయ్య, మాలోతు కిషన్, కొర్ని మల్లమ్మ, అనిల్, ఉప్పలయ్య,శ్రీను,పార్టీ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఎడ్ల వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.



కురవి అక్టోబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలం నల్లెల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల వెంకన్న ఇటీవల గుండెపోటు తో మరణించగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, లు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రారెడ్డి,గ్రామ అధ్యక్షుడు నిమ్మలగంటి కృష్ణ మూర్తి,బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఇంచార్జిబండిదీపక్,అంబటిశ్రీనివాస్,చాంద్,మల్లికార్జున్,రాంబాబు,స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

### మృతదేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్.....



నెల్లికుదురు అక్టోబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని పలు కుటుంబాలను మహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళి నాయక్ పరామర్శించారు. శుక్రవారంమండల కేంద్రంలోనిబచ్చు శంకర్ కుమారుడు బచ్చు సాకేత్ఉద్యోగంలో ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సాకేత్ మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చిమనోధర్యం ఇచ్చారు. నైనాలగ్రామంలోని ఏర్పుల వెంకటమల్లుమృతి చెందినవిషయం తెలుసుకొనివారిపార్థివ దేహానికికాంగ్రెస్ పార్టీ కండువా కప్పి,పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నల్లగుట్ట తండాలోని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్అధ్యక్షులు గుగులోతు శ్రీనుతల్లి అచ్చి తీవ్ర అనారోగ్యంతో పది రోజులుగా అవస్థ పడుతున్న విషయం తెలుసుకొని మరి ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. త్వరలోనే కోలుకుంటారని అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీజిల్లా సీనియర్ నాయకులునాయిని సత్యపాల్ రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,పట్నం శెట్టి నాగరాజు,పీర్నాకి సుధాకర్,మాజీ మండల యూత్ అధ్యక్షులుగోగులఅశోక్,బానోతురమేష్,నైనాల గ్రామం మాజీ ఎంపిటిసి పెరమాండ్ల గుట్టయ్య గౌడ్,గ్రామ సీనియర్ నాయకులు ఆకుల యాక సాయిలు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన ఐడీసీ డిఈ రవీందర్



శాయంపేట, అక్టోబర్ 04,(సూర్య న్యూస్ ) : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల సివిల్ పనులను శుక్రవారం టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ డిఈ రవీందర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మిగిలి ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకేమైనా పనులు ఉంటే రెండో విడతలో పూర్తిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజమణి, ఎంపీడీవో ఫణీచంద్ర పాల్గొన్నారు.

## తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసి తరువాత ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరపకుండా డీఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగలను మోసం చేయడమే



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):- మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ముఖ్య నాయకులు అంబేద్కర్ సెంటర్ నందు ఓసి క్లబ్ లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పేల్లి అనిల్ కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఇటీవల వెలువడిన డీఎస్సీ ఉద్యోగ ఫలతాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పాటించకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగలను మోసం చేయడమే అన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసే విధంగా వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల నియామకాలు చేయడం మాదిగలను వంచించడమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో మొదట తనే వర్గీకరణ అమలు చేస్తానని అవసరం ఐతే గెజిట్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేస్తాను అని చెప్పి ఈ రోజు మాటలు మార్చడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల ద్రోహిగా వ్యవహరిస్తూ , మాలల కోసమే పనిచేస్తుందని దుయ్యబట్టారు, వర్గీకరణ వెంటనే అమలు చేయాలి లేని పక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ నెల 9 వ తారీఖున జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ఎల్లయ్య మాదిగఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు, కత్తుల రేణుక మాదిగఎంఎంఎస్హాజిల్లా అధ్యక్షురాలు ,ఎండీ రజియా ఎంఎస్పి జిల్లా అధ్యక్షురాలు, పోలేపాక ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, అబ్బూరి వినోద్ రెడ్డి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు,చెలగోళ్ళ వెంకన్న వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పొలేపాక. శంకర్ మాదిగ మిర్యాల. శ్రీనివాస్ మాదిగ, కందిపాటి వెంకటేష్ మాదిగ, కందిపాటి భిక్షపతి మాదిగ సంగేపొంగు. శ్రీనివాస్ మాదిగ, బోడ సుమిత్ర ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణెమ్మ, గుండెల సరిత,ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు మబ్బు కవిత సీనియర్ నాయకులు రామరాజు పద్మ, కోళ్ల చంద్రకళ, కుంట రజిత ముదిరాజ్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సాకేత్ దర్యాప్తు చేస్తున్న పోలీసులు....



నెల్లికుదురు అక్టోబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోనిబచ్చుశంకర్ కుమారుడు బచ్చు సాకేత్ (22)గత ఆరు నెలలుగా ప్రవేట్ కంపెనీలో సాఫ్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడని ఉద్యోగంలోఉన్న ఒత్తిడి తట్టుకోలేక శుక్రవారం తన స్వగృహంలోనే ఫ్యాన్ కిఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ చిర్రరమేష్ బాబుతెలిపారు. మృతుని తండ్రి బచ్చు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు.

# సఖి కేంద్రం అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.



శాయంపేట, అక్టోబర్ 04,(సూర్యన్యూస్ ) :హోమహిళలకు సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్, వైద్య, పోలీసు, న్యాయ సహాయాలతో పాటు, తాత్కాలిక వసతి అందిస్తున్నామని సఖి కేంద్రం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేసు వర్కర్ హరిత సూచించారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం సిసి వీవో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు సఖి కేంద్రంపై వారు అవగాహన, ముఖ్య ఉద్దేశాలు, అందిస్తున్న సేవలను గురించి వివరించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహించబడుతుందని, ఇందులో 5 రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు లాంటి వాటి నుండి రక్షణ పొందడానికి 24 గంటలు సేవలను అందిస్తున్నామని, అత్యవసర సమయంలో 181 టోల్ ఫ్రీ నెంబర్, 0870 - 2452112 కు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందాలని సూచించారు.

# తండా సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించినబానోతు రమేష్



నెల్లికుదురు అక్టోబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నల్లగుట్ట తండా శివారు బానోతు బొజ్యతండాలోని గుడి సమీపంలోచేతి పంపులోనీళ్లు రావడం లేదని,తండాలో కరెంటు సమస్య రోజురోజుకు ఇబ్బందులకు గురి చేస్తుందని శుక్రవారం నల్లగుట్టతండాలో పర్యటించిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ని కాంగ్రెస్ నాయకులు బానోతు రమేష్ కలిసి తండాలోనిసమస్యలనువివరించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే మురళి నాయక్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరించే దిశగాపనిచేద్దామన్నట్లు తెలిపారు. వారితోపాటుడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు నాయక్,శ్రీను,

## పోలీస్ వారి ఆధ్వర్యం లో మెగా జాబ్ మేళా

### తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి ఉపేందర్






తొర్రూరు అక్టోబర్04 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మండల యువతీ యువకులకుపోలీసువారి ఆధ్వర్యం లో మేగా జాబ్ మేళా తేదీ 8/ 10 /2024 మంగలవారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు వెళ్లే దారిలో ఏ బి ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ శ్రీయుత సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి అద్వర్యం లో టెన్త్,ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు వివిధ కార్పొరేట్ కంపెనీలతో ఏర్పాటు చేసే జాబ్ మేళా కు హాజరై ఉద్యోగాలను సాధించాలని కోరుచున్నాము పైన తెలిపిన క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.ఆసక్తి కలవారు ఉదయం 9 గంటల వరకే వారి యొక్క సర్టిఫికెట్లతో ఫంక్షన్ హాల్ కు హాజరు కాగలరు .తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్.

# మౌనిక మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి..

### న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

### కూతురుని చంపిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి..



వేలేరు అక్టోబర్ 04, సూర్య న్యూస్ ప్రేమ పేరుతో తమ బిడ్డను లొంగతీసుకుని గర్భవతిని చేసి చిత్రహింసలు పెట్టి చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత తల్లితండ్రులు వేడుకుంటున్నారు. వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామానికి చెందిన భూక్య సమ్మయ్య, సత్తమ్మ దంపతుల రెండవ కూతురు మౌనిక సిద్దిపేట జిల్లా అక్కన్న పేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన గూగులోతు లక్ష్మణ్ తమ కూతురిని ప్రేమ పేరుతో మోసం చేసి పెళ్ళి చేసుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆరోపించారు..భాధితులు భూక్య సమ్మయ్య సత్తమ్మ దంపతులు తెలిపిన వివరాల ప్రకారం తమ రెండవ కూతురు లక్ష్మణ్ అనే వ్యక్తి మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకొని ఎనిమిది నెలల గర్భవతి ని చేసి చిత్ర హింస లు పెట్టి చంపారాని ఆరోపించారు.ఈ విషయం పై నెల రోజుల క్రితం వేలేరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అధికారులు న్యాయం చేస్తామని చెప్పి జాప్యం చేస్తున్నారని అన్నారు.కూతురు మృతి పై కారణమైనగుగులోతూ లక్ష్మణ్ ,రంగా , తల్లి మాలి , గూగులోతు రాజు ఎర్రబెల్లి కి చెందిన భూక్య సాంబరాజు, నిర్మల,అరుణ్ లపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలనీ కోరారు..

## కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ..

### దుర్గా మాత ను లక్ష్మీదేవి రూపంగా కొలుస్తూ ఆర్యవైశ్యులు నోట్లతో అలంకరించారు.

### 21 లక్ష 21 వేల ఇరవై ఒక్క రూపాయలతో కొత్త నోట్లతో అలంకరణ..







మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 04, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రాంతాల వారీగా తమ తమ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా భక్తులు అమ్మవారిని పూజిస్తున్నారు. నవ రాత్రుల్లో రెండవ రోజున అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులను అనుగ్రహిస్తున్నారు.
నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని రూ 21 లక్ష 21 వేల ఇరవై ఒక్క రూపాయలతో కొత్త నోట్లతో అలంకరణలో భాగంగా 1 లక్ష రూపాయల కాయిన్ 5000 రూపాయల కాయిన్ 1000 రూపాయలు కాయిన్ 500, 350, 100,20,10, కాయిన్స్ తో అలంకరణ ప్రత్యేక ఆదరణ కల్పించారు. అలంకరణ చేసినారు. ఇలా ఏటా అమ్మవారిని లక్ష్మీ రూపంలో నోట్లతో అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు అమ్మవారిని అలంకరించేందుకు తమ శక్తికొలది ధనాన్ని సమర్పిస్తారు. అనంతరం ఆ డబ్బును అమ్మవారి ప్రసాదంగా భావించి ఎవరు ఇచ్చిన ధనాన్ని వారు తిరిగి తీసుకు వెళ్తారు. కేవలం అమ్మవారినే కాకుండా ఆలయం ప్రాంగణం మొత్తం కరెన్సీ నోట్లతో అలంకరిస్తారు. ఈ క్రమంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారిని లక్ష్మీ మాత రూపంలో దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. స్థానికులే కాకుండా చుట్టుపక్కల నుంచి భక్తులు అమ్మ అనుగ్రహం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో చౌడవరపు మోహన్ రావు మంజు వాణి ఇమ్మడి రవికుమార్ గీతారాణి శ్రీరంగం కిషోర్ సుభాషిణికుమార్ చౌడవరపు సుజాత చౌడవరపు రంగన్న మధుసూదన్ విజయ్ గుప్త శ్రీకళ నర్మదా జ్యోతి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### .....ఎస్సై రమేష్ బాబు

### ప్రజలకుఅవగాహన కల్పించిన పోలీసు కళాబృందం





నెల్లికుదురు అక్టోబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) నేటి ఆధునిక సమాజంలోమూఢనమ్మకాలను విశ్వసించకుండాసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలనిఎస్సై రమేష్ బాబు అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి మండలం నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ముప్పారం గ్రామంలో ప్రజలకుసైబర్ నేరాలు,మూఢనమ్మకాలు, గుడుంబా, గంజాయి, బెట్టింగులపై పోలీసులకళా జాగృతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ యువతసులభతరంగా డబ్బు వస్తుందని ఆశపడి బెట్టింగులకువశంఅవుతున్నారని అన్నారు. యువత టెక్నాలజీనిఉపయోగకరంగా వాడుకోవాలి కానీ వ్యసనంగాఅలవాటు చేసుకోకూడదని సూచించారు.గ్రామాలలో గంజాయి గుడుంబావంటి వాటికి చోటు ఇవ్వకుండాప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.సైబర్ నేరాలలో భాగంగామన అకౌంట్లో లోని డబ్బులు కాజేసే విధంగాసైబర్ నేరగాళ్లమోసపూరిత యాప్ లను ఓకే చేయవద్దని హెచ్చరించారు.కార్యక్రమంలో జాగృతి కళాబృందం, పోలీసుసిబ్బంది కిరణ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ ఛైర్మన్ మనోజ్ గౌడ్



పర్వతగిరి (సెప్టెంబర్ 4 )సూర్య న్యూస్పర్వతగిరి మండలంలోని మోత్య తండా లో కి,, శే బట్టు ఈర్య ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని పిఎసిఎస్ ఛైర్మెన్ యం. మనోజ్ గౌడ్ పరమార్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు